తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
04 మార్చి 2026
పేజీలు : 8
Follow :

# శ్రీపాద స్మారక అవార్డుల ప్రధానం




**మంథని, ( జనంసాక్షి) :**
స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ అసెంబ్లీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు 89వ జయంతి పురస్కరించుకొని సోమవారం శిల్పకళ వేదిక లో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో పలు రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి శ్రీపాదరావు తనయుడు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు స్మారక అవార్డులు అందజేశారు. ఇందులో భాగంగా భారత రక్షణ రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన డాక్టర్ జీ. సతీష్ రెడ్డి, అన్నమయ్య కీర్తనలను ప్రపంచవ్యాప్తం చేసిన పద్మశ్రీ డాక్టర్ శోభారాజు, సాంకేతిక, వృత్తిపర విద్యలో నూతన ఆవిష్కరణలకు మార్గదర్శకులు డాక్టర్ కొప్పారపు సుబ్బరంగయ్య , టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కు చెందిన వెంకటరామన్ లు శ్రీపాదరావు జీవన సాఫల్య పురస్కారాలను ముఖ్య అతిథులు కర్ణాటక స్పీకర్ ఖాదర్, శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, శ్రీపాదరావు సతీమణి జయమ్మ, మంత్రి శ్రీధర్ బాబు తదితరుల చేతుల మీదుగా అందుకున్నారు.



# రంగుల పండుగ హోలీ చిన్నారుల సంబరాలు

**కథలాపూర్, మార్చి 3 (జనంసాక్షి)**
కథలాపూర్ మండల కేంద్రంతో పాటు భూషణరావుపేట, సిరికొండ, గంబీరుపూర్, పోతారం,కలికోట,పోసానిపేట, మరియు వివిధ గ్రామాల్లో రంగుల పండుగ హోలీని మంగళవారం రోజున ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో పిల్లలు, యువకులు, పెద్దలు కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకున్నారు.యువకులు చిన్నారులు సంగీతానికి అనుగుణంగా నృత్యాలు చేస్తూ పండుగ ను మరింత రంగులమయం చేశారు.హోలీ పండుగ భారతీయ సంస్కృతికి ప్రతీక అని తెలిపారు.

# రుద్రంగి లో ఉద్రిక్తత మృతదేహం కోసం రోడ్డెక్కిన బంధువులు



వార్తా లోపలి పేజీలో

## హోలీ స్నేహభావంతో కూడినది : కౌన్సిలర్ దూడం రజని శ్రీనివాస్



**సిరిసిల్ల టౌన్ మార్చి 3 (జనంసాక్షి)**
సిరిసిల్లలోని నెహ్రూ నగర్ 6వవార్డ్ కౌన్సిలర్ దూడం రజనీ శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో హోలీ సంబరాల్ని ఘనంగా జరుపుకున్నారు. ఒకరిని ఒకరు రంగులు చల్లుకుని, కోసం ఆత్మీయతల్ని పంచుకుంటూ స్నేహభావంతో అలాయ్ బలాయి తీసుకుని సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ హోలీ అంటే రంగులు చల్లుకోవడమే కాదు ప్రతి హృదయంలోని మౌనభాషను తెలుపుతూ, స్నేహభావంతో మెలుగుతూ ఉండేది ఈ హోలీ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరవ వార్డు అధ్యక్షుడు బూర బాబి, తాటి వెంకన్న, కట్ల సంజీవ్ గజ్జెల్లి మహేష్, వేముల గోపి, గజ్జల్లి మధు, గాజుల భాస్కర్ చిలగాని సత్యం, బచ్చు బాలరాజు, బూట్ల మోహన్ సిరిసిల్ల నాగేష్, 6వ వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మా అనాధ వృద్ధాశ్రమంలో హోలీ సంబరాలు

**గంభీరావుపేట ఫిబ్రవరి 03(జనంసాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలోని వృద్ధులందరితో కలిసి మంగళవారం రోజున హోలీ పండుగను ఆనందోత్సవాల నడుమ మా వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లుగారి నర్సయ్య గౌడ్ జరుపుకున్నారు. అశేష అనుభవంతో నిండి పండిన వృద్ధులను హోలీ సంబరాల తో సంతోషపెట్టడానికి ఈ రంగుల హోలిని జరిపి వారి ఆనందాన్ని పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని సేవా రత్న అవార్డు గ్రహీత మల్లు గారి నరసయ్య గౌడ్ అన్నారు. అందరి జీవితాలలో చేరగని సంతోషాన్ని సంతృప్తిని నింపే హోలీ పండుగగా నిలవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు.



# కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి

**రాయికల్ జనంసాక్షి :**
అల్లీపూర్ గ్రామంలో మంగళవారం మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి పర్యటించారు. గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ వినయ్ కుమార్ కుటుంబాన్ని అలాగే దోసరపు జనార్ధన్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డ్ మెంబెర్ అనుమల్ల రాజ్ కుమార్, 13వ వార్డ్ మెంబెర్ వనిత, ఎంబారి రమేష్, అత్తినేని గంగారెడ్డి, మోర శివ, వినోద్, పోతు శ్రీను, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## గన్నేరువరం మండలంలో ఘనంగా హోలీ సంబరాలు

### కుల, మతాలకు అతీతంగా వేడుకలు



**గన్నేరువరం,మార్చి 03 (జనంసాక్షి):** గన్నేరువరం మండల వ్యాప్తంగా ఉత్సవంగా.. ఉల్లాసంగా హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో పల్లెల్లో రంగులు చల్లుకుంటూ ప్రజలు ఎంజాయ్ చేసారు. ముఖ్యంగా వెరైటీ రంగులతో పరస్పరం పోసుకుంటూ యూత్ కేరింతలు కొడుతూ సంతోషంగా గడిపారు. డాన్సులు చేస్తూ హ్యాపీగా ఉన్నారు. మండలకేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆత్మీయులంతా ఒకరికొకరు రంగులు పూసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ వేడుకల్లో గన్నేరువరం సర్పంచ్ రంగవేణి లచ్చినర్సు, ఉప సర్పంచ్ రామంచ స్వామి,గౌడ సంఘం మండల అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్, యాదవ సంఘం మండల అధ్యక్షులు సందవేణి ప్రశాంత్, గన్నేరువరం పద్మశాలి సంఘం అధ్యక్షులు తెల్ల రవీందర్, గ్రామ వార్డ్ మెంబర్ మచ్చ సాయికృష్ణ, నాయకులు టేకు అనిల్, వంగర మల్లయ్య గౌడ్,రేపాక బాబు, తెల్ల సంతోష్, బూర రామకృష్ణ, తెల్ల బాలరాజు, తెల్ల మహేష్, వేముల నాందేవ్, బూర శ్రీనివాస్, భీమనాతిని వెంకటేశం, సబ్బని మహేష్, బూర కమలాకర్,తేల అక్షిత్,బూర నవీన్,యువకులు పాల్గొన్నారు.

## రంజాన్ ఉపవాసం సందర్భంగా హరిత సేన అధ్వర్యంలో మజీద్ ఆవరణలో మొక్కలు నాటిన మజీద్ కమిటీ సభ్యులు



**మేడిపల్లి (జనంసాక్షి):** మాజీ రాజ్యసభ సభ్యులు జోగిని పల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలో రంజన్ ఉపవాసం సందర్భంగా మజీద్ ఆవరణలో కమిటీ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులుతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎంపీ సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మంచి కార్యక్రమాన్ని చేపట్టారని, అందుకు తనకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలానే ప్రతి ఒక్కరూ కూడా మొక్కలు నాటి పర్యావరణానికి తోడ్పడాలని కోరుకుంటున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సాదిక్,మజీద్ కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు జవీద్ హోలీ, మసూద్, నాసిర్,సలీం,ఏజెంట్ హైమద్ ,సయ్యద్ ముక్తార్ , హైమద్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గోపి ఉపాధ్యక్షులు ఏండి రహీం జిల్లా సలహాదారు అబ్దుల్ మజీద్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నూతుపెల్లి చిన్న భూమయ్య కో ఆప్షన్ షేక్ హైమద్, మాజీ ఎంపీటీసీ పల్లాల రాజేశ్వర్ రెడ్డి, ముగల నరేందర్, అశోక్ మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో ఉద్రిక్తత మృతదేహం కోసం రోడ్డెక్కిన బంధువులు



**రుద్రంగి మార్చి 3 (జనం సాక్షి)**రుద్రంగి మండలకేంద్రనికి చెందిన బాధనవేణి కావ్య అనే మహిళ 19 వ తేదీన ఇంట్లో నుండి వెళ్ళిపోయింది పోలీసులు మిస్సింగ్ కేసుగా నమెదు చేశారు. సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా జులపల్లి కుమ్మరి కుంట కెనాల్ వద్ద గుర్తు తెలియని మహిళ మృత దేహం లభించడంతో కావ్య కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.కుటంబ సభ్యులు మృతదేహం ఒంటిపై ఉన్న దుస్తులు చూసి కావ్య గా గుర్తించారు.ఇదిలా ఉండగా కావ్య మృతదేహం వద్ద ఉన్న దుస్తులే చూపెట్టారని మృతదేహాన్ని అప్పగించకుండా ఖననం చేశామని పోలీసులు చెప్పడంతో కుటుంబ సభ్యులు ఆగ్రహానికి గురయ్యారు రోడ్డుపై బైఠాయించి మృతదేహాన్ని అప్పగించాలని కావ్య కొడుకులు రోధిస్తున్న తీరు గ్రామస్తులను కంటతడి పేటిస్తుంది.ఇంటికి తిరిగి వస్తది అనుకున్న అక్క మృతి చెందడంతో కనీసం మృతదేహాన్నైనా అప్పగించాలని కావ్య తమ్ముడు కొడుకులు కన్నీరుమున్నీరవుతున్నారు.పోలీసులు మొదటినుంచి కేసును సరిగ్గా దర్యాప్తు చేయలేదని ఆరోపించారు.కనీసం మృతదేహాన్ని అప్పగించాలని సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహిస్తామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రెండు మూడు రోజుల్లో రుద్రంగికి ఎల్లంపల్లి నీరు రైతులు అధైర్య పడవద్దు

### ఏఎంసి చైర్మన్ చేలుకల తిరుపతి



**రుద్రంగి మార్చి 3 (జనం సాక్షి)**రుద్రంగి మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గండి నారాయణ,మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ.... ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గత ఫిబ్రవరి నెలలోనే ఎల్లంపల్లి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అలాగే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలవడం జరిగిందని ఎమ్మెల్యే కోరిక మేరకు అధికారులు నీటిని విడుదల చేసారని ఫజుల్ నగర్ నుండి మల్యాల జోగపూర్ పంప్ హౌజ్ వరకు నీళ్లు వచ్చాయని రెండు మూడు రోజుల్లో రుద్రంగి వస్తాయని తెలుసుకొనే నిన్నటి రోజున బిఅరెస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు.మేము అడిగితేనే ఎమ్మెల్యే నీళ్లు ఇచ్చారని గొప్పలు చెప్పుకోవడానికి పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి బిఆరెస్ నాయకుల తపన అని అన్నారు.నియోజకవర్గ రైతులకు నీరు అందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సురమ్మ ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.వర్షాలు సరిగ్గా పడకపోవడంతో భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయని దానికి కూడా ఎమ్మెల్యే ను ప్రభుత్వాన్ని తప్పుపట్టి మాట్లాడడం బిఆరెస్ నాయకుల విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.నియోజకవర్గ రైతులకు నీరు అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారని అన్నారు.అవిగో నీళ్లు ఇవిగో నీళ్లు అని మాయమాటలు చెప్పి ఓట్లు దండుకునే అలవాటు బిఆరెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు.నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత అయినటువంటి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను విమర్శించేస్తాయి బిఆరెస్ నాయకులకు లేదని మరోసారి ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తే సహించేది లేదని అన్నారు.రైతులు అధైర్య పడవద్దని త్వరలోనే రుద్రంగి కి ఎల్లంపల్లి నీళ్లు వస్తాయని తెలిపారు.

## జ్ఞానదీప్ పాఠశాలలో పదవ తరగతి వీడ్కోలు సమావేశం




**ఎల్లారెడ్డిపేట, మార్చి 03, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో గల జ్ఞానదీప్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ మిట్టపల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి కృష్ణహరి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రాహుల్‌రెడ్డి పాల్గొన్ని మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని కష్టపడి చదివి తల్లిదండ్రులు, గురువుల ఆశయాలను సాధించాలని ఆకాంక్షించారు. పదవ తరగతి అనేది జీవిత ప్రయాణంలో ఒక ముఖ్యమైన మలుపు మాత్రమేనని, ఇక్కడి నుంచి మొదలయ్యే ప్రతి అడుగు భవిష్యత్తును నిర్మిస్తుందని పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన ఉంటే ఎలాంటి లక్ష్యమైనా సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. పాఠశాల యాజమన్యం, ఉపాధ్యాయులను అభినందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సాబేర బేగంగౌస్, కాంగ్రెస్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ సాహేబ్, గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ కొండాపురం వెంకటరెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, లు పాల్గొన్నారు

## స్పీకర్ వ్యవస్థకే వన్నె తెచ్చిన విలువల శిఖరం “శ్రీపాద”

### పదవి అంటే అధికారం కాదు... బాధ్యత అని చాటి చెప్పిన దార్శనికుడు

### దుద్దిళ్ల శ్రీపాద రావు విలువల రాజకీయం.. నేటి తరానికి స్ఫూర్తిదాయకం

### జయంతి వేడుకల్లో కర్ణాటక స్పీకర్ యూటీ ఖాదర్ ఫరీద్



**మంథని, ( జనంసాక్షి ) :** స్పీకర్ వ్యవస్థకే వన్నె తెచ్చిన విలువల శిఖరం శ్రీపాదరావు అని కర్ణాటక స్పీకర్ యూటీ ఖాదర్ ఫరీద్ కొనియాడారు. రాజకీయాల్లో పదవి అనేది నెత్తిన పెట్టుకునే కిరీటం కాదు, అది బాధ్యత అని చాటిచెప్పిన దార్శనికుడన్నారు. సోమవారం రాత్రి హైటెక్ సిటీలోని శిల్పాకళా వేదికలో తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు విగ్రహానికి వారి తనయుడు మంత్రి శ్రీధర్ బాబు, ఇతర అతిథులతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం యూటీ ఖాదర్ ఫరీద్ మాట్లాడుతూ.. సర్పంచ్ నుంచి స్పీకర్ వరకు ఎదిగిన శ్రీపాద రావు రాజకీయ ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనం లేకపోతే అది అధికారం అవుతుంది తప్ప సేవ కాదని బలంగా విశ్వసించారన్నారు. చివరి వరకూ... ప్రజా సేవే శ్వాసగా విలువలతో కూడిన రాజకీయం చేశారన్నారు. ప్రజాప్రతినిధి సరిగ్గా పనిచేయకపోతే వెనక్కి పిలిచే “రీకాల్” విధానాన్ని మనస్ఫూర్తిగా సమర్థించిన గొప్ప ప్రజాస్వామ్యవాది శ్రీపాద రావు అని అన్నారు. స్పీకర్‌గా ఉన్నప్పుడు అధికార, ప్రతిపక్షాలకు సమాన అవకాశం కల్పించి ప్రజాస్వామ్య విలువల్ని కాపాడారన్నారు. ఒక నాయకుడు ఎలా బతకాలో మాత్రమే కాదు, చనిపోయిన తర్వాత కూడా ప్రజల గుండెల్లో ఎలా బతికి ఉండాలో నిరూపించిన ధన్యజీవన్నారు. రాజకీయాల్లో నైతికత, పార్లమెంటరీ విలువలు ప్రశ్నార్థకమవుతున్న ప్రస్తుత తరుణంలో ఇలాంటి మహనీయులు చూపిన అనుసరణీయమన్నారు. సభాపతి హోదాలో ఆయన నెలకొల్పిన ప్రమాణాలు నేటి తరుణంలో ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసం ఆయన పడిన తపన... నేటి తరం నాయకులకు ఒక పాఠ్యపుస్తక మన్నారు. శ్రీపాదరావు కేవలం చట్టసభకే పరిమితం కాలేదని, సామాజిక ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో కూడా అమాయకులను రక్షించేందుకు రాజ్యాంగ పరిధిలో ఉండి ధైర్యంగా పోరాడారని గుర్తు చేశారు. ఆయన చూపిన విలువల బాటలో పయనిస్తూ, తండ్రికి తగ్గ తనయుడిగా, నిబద్ధత గల నాయకుడిగా మంత్రి శ్రీధర్ బాబు ప్రజా సేవలో ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తిని రాబోయే రోజుల్లోనూ కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండా ప్రకాశ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్, ఎమ్మెల్యేలు విజయ రమణా రావు, రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్, ఆది శ్రీనివాస్, ప్రేమ్ సాగర్ రావు, గండ్ర మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, బల్మూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండలంలో ఘనంగా హోలీ సంబరాలు



**గోదావరిఖని, జనంసాక్షి :**పాలకుర్తి మండలంలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ హోలీ సంబరాలలో బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.మండల అధ్యక్షులు మేరుగు నరేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని హోలీ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి కార్యకర్తలకు రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.సమాజంలో సఖ్యత, సౌభ్రాతృత్వం, ఐక్యత పెంపొందించేందుకు హోలీ వంటి పండుగలు దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల అధ్యక్షులు మెరుగు నరేష్, పరికిపండ్ల రామ్, జట్పుట్ తిరుపతి, గండికోట కుమార్,కన్నం వెంకటేష్, లక్ష్మణ్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కర ఘాట్‌లను సందర్శించిన

### పెద్దపల్లి డీసీపీ రాంరెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్, గోదావరిఖని సబ్ డివిజన్ అంతర్గం పోలీస్ స్టేషన్ పరిధి ఎల్లంపల్లి ప్రాజెక్ట్, గోలివాడ, గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి గోదావరి బ్రిడ్జ్ సమీపంలోని గోదావరి పుష్కర ఘాట్‌లను పెద్దపల్లి డీసీపీ రామ్‌రెడ్డి ప్రత్యక్షంగా సందర్శించి గోదావరి తీర ప్రాంతాల్లో పుష్కరాలు ఏర్పాట కోసం తీసుకుంటున్న చర్యల ఏర్పాట్లపై పూర్తిస్థాయి కార్యచరణ రూపొందించాలని పలు సూచనలు చేశారు.గోదావరి తీరంలో అధిక సంఖ్యలో భక్తులు పుష్కర స్నానాలు ఆచరించి అవకాశం ఉందని ఘాట్‌ల వద్ద భక్తుల రాకపోకలు,భద్రతా ఏర్పాట్లు, బ్యారికేడింగ్, సీసీ కెమెరాల పనితీరు, లైటింగ్ సౌకర్యం, పార్కింగ్ ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపులు వంటి అంశాలను డీసీపీ సవివరంగా పరిశీలించారు. ప్రత్యేకించి మహిళలు,వృద్ధులు, చిన్నారులు పుష్కర స్నానాల సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, అత్యవసర పరిస్థితుల కోసం కంట్రోల్ రూమ్, ఘాట్ పరిసరాల్లో శుభ్రత,భక్తులు సురక్షితంగా,ప్రశాంత వాతావరణంలో పుష్కర ఘాట్‌లను వినియోగించ ుకునేలా అన్ని శాఖల సమన్వయం తో సమగ్ర ప్రణాళిక రూపొందించి పని చేయాలని అధికారులకు డీసీపీ స్పష్టం చేశారు.డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ రమేష్, రామగుండం సీఐ గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాద్‌రావు, అంతర్గం ఎస్ఐ వెంకట్ పాల్గొన్నారు.

## ఆర్‌జీ-1 పరిధి ఆర్‌సీఓఎ క్లబ్‌లో డైనింగ్ హాల్ ప్రారంభం

### సింగరేణి ఆర్‌జీ-1 జీఎం లలిత్‌కుమార్



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి ఆర్‌జీ-1 పరిధి ఆర్‌సీఓఏ క్లబ్‌లో డైనింగ్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఆర్‌జీ-1 జీఎం డి.లలిత్‌కుమార్ చేతులమీదుగా ప్రారంభించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జీఎం లలిత్‌కుమార్ మాట్లాడుతూ ఆర్‌సీఓఏ క్లబ్ అభివృద్ధిలో ఇది ముఖ్యమైన అడుగని పేర్కొన్నారు.కొత్త డైనింగ్ హాల్ ద్వారా సభ్యులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ సదుపాయం ద్వారా సమావేశాలు,సాంస్కృతిక కార్యక్రమాలు,ఇతర కార్యక్రమాలు మరింత సౌకర్యవంతంగా నిర్వహించవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు.

# పండుగపూట ఆ ఇంట్లో విషాధం

### జీఎం కాలనీలో యువకుడు ఆత్మహత్య



**గోదావరిఖని, జనంసాక్షి :**ఒక్కగానొక్క కొడుకు ఉరేసుకుని మృతిచెందడంతో ఆ ఇంట్లో విషాధం అలుముంది.అన్ని విషయాల్లో ముందుంటాడని..అన్ని రకాలుగా తోడు ఉంటాడని..ఎన్నో కలలుకన్న ఆ తల్లి.. కొడుకు మృతి చెందడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తుంటే కాలనీవాసులను కలచివేసింది.చిన్నకొడుకని ఆ తల్లి అన్ని రకాలుగా ముందుంటూ..కొడుకును అల్లారుముద్దుగా చూసుకుంటోంది.ఆ కుటుంబానికి ఉన్న ఒక్క కొడుకు మృతిచెందడంతో ఆ తల్లి విఘతజీవిగా మారడంతో కాలనీవాసులు కన్నీరుపెట్టుకున్న ఘటన జీఎం కాలనీలో చోటుచేసుకుంది.ఉన్న ఒక్క కొడుకు మృతిచెందడంతో నాకు దిక్కెవరూ అంటూ విలపిస్తుంటే అక్కడున్న వారికి కంటతడిపెట్టించింది.28 సంవత్సరాలు అల్లారుముద్దుగా పెంచిన కొడుకు ఉరేసుకుని మరణించడం స్థానికులను కంటనీరు పెట్టించింది.స్థానిక జీఎం కాలనీలో మిగనబోయిన భార్గవ్ (28) సోమవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.పోలీసులు. .భార్గవ్ తల్లి స్వరూప తెలిపిన వివరాల ప్రకారం..తన అన్న చనిపోవడంతో అతని సింగరేణి ఉద్యోగం భార్గవ్‌కు వచ్చింది.గత రెండు సంవత్సరాల నుంచి బావిలోపల డ్యూటీ చేయలేక ఇంటి వద్దనే ఉంటున్నాడు.కుటుంబ పోషణకు అప్పులు చేశాడు.అప్పులు తీర్చలేక, ఆర్థిక ఇబ్బందులతో ఇంట్లో ఇనుపరాడుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.తల్లి మిగనబోయిన స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ. పి.రాజయ్య తెలిపారు.

## కార్మిక క్షేత్రంలో ఘనంగా హోలీ పండుగ వేడుకలు

### 49వ డివిజన్‌లో అట్టహాసంగా రంగుల హరివిల్లుతో హోలీ వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం కార్పొరేషన్ పరిధిలో హోలీ పండుగ వేడుకలు చంద్రగ్రహణం ప్రభావంతో కొన్ని ఏరియాలో మాత్రమే జరుపుకున్నారు.ప్రధానంగా కార్పొరేషన్ పరిధిలోని 47, 48, 49 డివిజన్ లో మాత్రం హోలీ వేడుకలను మహిళలు, పురుషులు చిన్నపెద్ద అనే భేదం లేకుండా రంగులు చల్లుకుంటూ హోలీ నినాదాలు చేశారు.నీటితో కలిపిన రంగులను చల్లుకుంటూ ఘనంగా నిర్వహించారు.కార్పొరేటర్ సాగి సంతోష్‌రావు వేడుకల్లో పాల్గొని అందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఇందులో మహిళలు గ్రూపులుగా రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ హోలీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు అలాగే పురుషులు సైతం రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలను వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డిజె సౌండ్లతో నృత్యాలు చేస్తూ చిన్నపిల్లలు నీటితో కూడిన రంగులను కలుపుకొని చల్లుకుంటూ హోలీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకొని ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.ప్రభుత్వ సెలవు మంగళవారం కావడంతో ప్రభుత్వ ఆధీనంలో పనిచేసే ఉద్యోగస్తులు మాత్రం వేడుకలను నిర్వహించారు.

### ఉత్సాహంగా రంగుల పండగ హోలీ వేడుకల్లో యువకులు

**వేములవాడ,మార్చి 3(జనంసాక్షి):**హోలీ పండుగ రోజు రంగులు ఒకరిపై ఒకరు చల్లుకుంటూ ఆనంద ఉత్సవాల మధ్య యువకులు హోలీ పండుగను జరుపుకున్నారు. చంద్రగ్రహణం ఉన్నప్పటికీ యువకులు ఉదయమే వేములవాడ పట్టణంలో హోలీ పండుగ సాంస్కృతి, సాంప్రదాయాలతో ఐక్యత, సౌభ్రాతృత్వం, ఆనందాన్ని ప్రతిబింబిస్తాయని హోలీ అనేది చెడుపై మేలుకు గెలుపును సూచించే పర్వదినమని, ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు. రంగులతో ఒకరినొకరు ఆహ్వానించుకుంటూ స్నేహభావాన్ని పంచుకునే ఈ వేడుక సమాజంలో సామరస్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు.హోలీ కంటే ఒక రోజు ముందు మన ప్రాంతంలో కామ దహనం పురాణాల ప్రకారం హోలీక అనే రాక్షసి మరణించడం వలన పలు ప్రాంతంలో కామ దహనం ను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని యువకులు తెలిపారు.



## వేములవాడలో పిచ్చి కుక్క బీభత్సం

### పలువురికి గాయాలు

### చికిత్స పొందుతున్న వారికి పూర్తిస్థాయిలో మెరుగైన వైద్యం అందిస్తాం

### మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**వేములవాడ,మార్చి 3(జనంసాక్షి):**వేములవాడ పట్టణంలో మంగళవారం ఉదయం పిచ్చి కుక్క స్వైర విహారం చేసి సుమారు 25 మంది ప్రజలను కరిచి గాయపరిచిన ఘటన కలకలం రేపింది. పలు కాలనీలు, ప్రధాన వీధుల్లో సంచరించిన కుక్క దాడితో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గాయపడిన వారిలో రాజన్న భక్తులు కూడా ఉన్నారు.గాయపడిన వారిని వెంటనే ఏరియా ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వారికి రేబీస్ నిరోధక టీకాలు, అవసరమైన చికిత్స అందిస్తున్నారు. కొందరికి తీవ్ర గాయాలు కావడంతో ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచినట్లు వైద్యులు తెలిపారు.విషయం తెలుసుకున్న వెంటనే మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్లు ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించి గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ బాధితులకు పూర్తి స్థాయిలో మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నాం అని అన్నారు.మున్సిపల్ పరిధిలో కుక్కల బెడదను తగ్గించేందుకు 15 రోజుల క్రితమే 40 కుక్కలను ఏ.బి.సి కేంద్రానికి తరలించామని తెలిపారు. మరిన్ని కుక్కలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించాం. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని తెలిపారు.ఈ ఘటన నేపథ్యంలో చైర్మన్ పుల్కం రాజు ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది పట్టణంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కుక్కల నియంత్రణ చర్యలను వేగవంతం చేశారు.

